జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక




మంగళ వారం 22.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-32 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

# విద్వేష రాజకీయాలు తెస్తుర్రూ...

## మోదీ అట్టర్లీ ఫేల్

## హర్యానా, పంజాబ్‌లో కొన్నట్లే మా వడ్లు కొనాలే



ముందస్తు ఎన్నికలకు పోయే ప్రసక్తే లేదు, తేల్చి చెప్పిన కేసీఆర్

- దేశంలో నిర్మాణాత్మక మార్పులతో కూడిన పరివర్తన రావాలి
- ఫ్రంట్‌పై అనేక చర్చలు జరుగుతున్నాయన్న కేసీఆర్
- దేశ రైతులకు రాజ్యాంగ రక్షణ ప్రభుత్వం రావాలే
- మోది ప్రభుత్వాన్ని నిద్రపోనియ్యం
- జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని తీసుకుపోతాం
- చైనా దేశ పెట్టుబడులు లక్షల కోట్లు చేజారిపోతున్నయ్
- మా సర్వే ప్రకారం 95 - 105 సీట్లు గెలుస్తాం
- 80వేల ఉద్యోగాలను నింపితీరుతాం
- ఇకపై ఢిల్లీ వేదికగా ఉద్యమాలు చేస్తాం, తీవ్రమైన నిరసన కార్యక్రమాలు నిర్మిస్తాం
- దేశ రాజకీయాలలో కీలక భూమిక పోషిస్తానని తెలిపిన కేసీఆర్

"ఈడీ, బీడీ, బోడి బెదిరింపులకు ఎవడు బయపడడు. కం.. మోస్ట్ వెల్‌కం...

-ముఖ్యమంత్రి కేసీఆర్

### మేదీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేసీఆర్

కాశ్మీర్ ఫైల్స్ సినిమా చూడాలని ఉద్యోగులకు సెలవులా !, దేశాన్ని ఎక్కడికి తీసుకుపోతున్నరు..!!, ఎన్నికలు వస్తున్నాయంటే ఉద్వేష పరిస్థితులను సృష్టిస్తూ ప్రజలను అనుకూలంగా మలుచుకొని ఓట్లు రాబట్టుకుంటున్నరని మండిపడ్డారు. భారతదేశంలో నిర్మాణాత్మక పరివర్తన మార్పు రావాలంటూ, జాతీయ స్థాయిలో రైతు ఉద్యమం చేస్తామని, 2024లో సంపూర్ణ క్రాంతి వైపు భారతదేశం రాస్తా వెసుకుంటుంది అని మోదీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.

**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** తెలంగాణ ఉద్యమం తరహాలో రైతు ఉద్యమం చేయాలని, రైతులను కాపాడుకునేందుకు బీజేపీపై తీవ్ర స్థాయిలో పోరాడాలని టీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ నుంచి కూడా కేంద్రం రెండు పంటలు కొనేలా పంజాబ్ తరహాలో ఉద్యమిద్దామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తుందని నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పలు కీలక విషయాలపై కేసీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు రాజ్యాంగ రక్షణ అవసరం అని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కంటే తీవ్రంగా ఆందోళన చేపడుతామని స్పష్టం చేశారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేసీఆర్ మండిపడ్డారు. విభజన చట్టం హామీలను అమలు చేయడంలో మోదీ సర్కార్ విఫలమైందని మండిపడ్డారు. 28వ తేదీన యాదాద్రికి పార్టీ శ్రేణులంతా తరలిరావాలని సూచించారు. ఉద్యోగాల భర్తీ పక్రియకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా సబ్ కమిటీ చర్యలు తీసుకోవాలని కేసీఆర్ సూచించారు. ఇటీవల విడుదలైన కశ్మీర్ ఫైల్స్ సినిమాపై ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి కావాల్సింది కష్మీర్ ఫైల్స్ కాదు.. డెవలప్‌మెంట్ ఫైల్స్ కావాలన్నారు. దేశంలో సమస్యలను పక్కదారి పట్టించడానికే ఈ సినిమాను విడుదల చేశారని మండిపడ్డారు. కేంద్రం కశ్మీర్ఫైల్ సినిమాను వదిలిపెట్టి, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలన్నారు. కశ్మీర్‌లో హిందూ పండిట్‌లను చంపినప్పుడు బీజేపీ అధికారంలో లేదా అని కేసీఆర్ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పక్కదోవ పట్టించడానికే కశ్మీర్ ఫైల్ సినిమాను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. కేంద్రం అసలు విషయాలను పక్కనపెట్టి ఈ సినిమాను



ముందుకు తెచ్చి ప్రజల దృష్టిని మళ్లించే దుర్మార్గం జరుగుతోందని కేసీఆర్ మండిపడ్డారు. సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్లు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్, రైతు బంధు సమితుల జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు, లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వర్‌రావు కూడా హాజరయ్యారు.

2

## ఎన్నికల ప్రధానాధికారిగా వికాస్రాజ్ బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)గా 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి వికాస్‌రాజ్ బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని బుద్ధ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు హాజరై.. వికాస్ రాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వికాస్‌రాజ్‌ను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్యకార్యదర్శి ప్రమోద్‌కుమార్ శర్మ గత బుధవారం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీఈవోగా ఉన్న శశాంక్‌గోయల్ కేంద్ర సర్వీసుల్లోకి డిప్యుటేషన్‌పై వెళ్లడంతో ప్రస్తుతం ఈ పోస్టు ఖాళీగా ఉన్నది. ఇంచార్జి సీఈవోగా అడిషనల్ సీఈవో బుద్ధప్రకాశ్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ నేథప్యంలో కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిస్థాయి సీఈవోగా వికాస్‌రాజ్‌ను నియమించింది. ప్రస్తుతం వికాస్‌రాజ్ జీఏడీ ముఖ్యకార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు.

## జిల్లాలో జనశక్తికి స్థానం లేదు: ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల, మార్చి 21 (అక్షర వెలుగు):** జిల్లాలో జనశక్తి నక్సలైట్స్ ఆయుధాలతో సమావేశం పెట్టారు అనే వార్త కొన్ని న్యూస్ ఛానెల్స్,సోషల్ మీడియాలో ప్రచారం అయ్యాయి. ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. అలాంటి సమావేశాలు జిల్లాలో జరగలేదని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనశక్తి మూమెంట్ లేదు అని, ప్రజలు ఎవరు కూడా భయపడవద్దన్నారు. అలాంటి సమాచారం ఉంటే దగ్గరలో గల పోలీస్ స్టేషన్‌లో సమాచార ఇవ్వాలని సూచించారు. జనశక్తి పేరు మీద ఎవరన్నా ఫోన్ కాల్ చేసి బెదిరిస్తే.. సమాచారం ఇవ్వాలని, నిందితులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో పదిసీట్ల కోటా

కోటాను రద్దుచేసే యోచనలో ఉన్నట్లు మంత్రి వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 21 (అక్షర వెలుగు):** కేంద్రీయ విద్యాలయాల్లో ఎంపీల కోటా కింద 10 సీట్లను కేటాయిస్తారు. ఎంపీలు లెటర్ జారీ చేసిన వారికి స్కూళ్లలో 10 మంది విద్యార్థులకు సీట్లు కల్పిస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ కోటాను ఎత్తివేయాలని కొందరు, లేదు ఆ కోటాను పెంచాలని కొందరు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ అంశాన్ని రాజకీయ పార్టీలతో కలిసి చర్చించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. లోక్‌సభలో ఈ అంశం గురించి చర్చించారు. దీనిపై రాజకీయ పార్టీలతో చర్చ నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను స్పీకర్ ఓం బిర్లా ఆదేశించారు. కోటాలో ఎందుకు వివక్ష ఉండాలని స్పీకర్ అన్నారు. కేంద్ర స్కూళ్లలో 10 సీట్ల కోటా సరిపోదు అని, దాన్ని పెంచండి లేదంటే రద్దు చేయాలని కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ డిమాండ్ చేశారు. అయితే ఎంపీల కోటాను రద్దు చేసే యోచనలో సభ ఉందని మంత్రి ప్రధాన్ అన్నారు. మనం ప్రజలకు ప్రతినిధులమని, కొందరి కోసం కాదన్నారు. మంత్రి నిర్ణయాన్ని కొందరు ఎంపీలు వ్యతిరేకించారు.

## ఉచిత విద్య ప్రభుత్వ లక్ష్యం

- గురుకులాల ఏర్పాటుతో నాణ్యమైన విద్య
- ఇంగ్లీష్ మీడియంతో మరింత శ్రద్ధ



**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో కేజీ టు పీజీ విద్య అమలులో భాగంగా 529 గురుకులాలు ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. నాణ్యమై న ఉచిత విద్యను అందిం చాలన్నదే తమ సంకల్పమని అన్నా రు. 5 నుంచి 12వ తరగతి వరకు గురుకులాల్లో విద్యా బోధన జరుగుతుందన్నారు. 5 నుంచి 12వ తరగతి వరకు గురుకులాల్లో విద్యా బోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నిధుల కొరత కారణంగా ఎలాంటి ప్రభుత్వ విద్యాసంస్థలు మూతపడలేదన్నారు. నీట్ పరీక్షలో ఫలితాలను మెరుగుపర్చడానికి ప్రత్యేక కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

## యూపిలో మారో దారుణం

మరుగుదొడ్డిలో మహిళపై లైంగికదాడి



లక్నో, మార్చి 21 (అక్షర వెలుగు): యూపీలో మహిళలు, బాలికలపై లైంగిక దాడులు ఆగడం లేదు. తాజాగా ప్రతాప్‌ఘఢ్ రైల్వేస్టేషన్‌లోని మరుగుదొడ్డిలో 20 ఏండ్ల యువతిపై లైంగిక దాడి జరిగిందని పోలీసులు వెల్లడించారు. మార్చి 19న ఈ ఘటన జరగ్గా ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. భర్తతో కలిసి రైలు కోసం మహిళ వేచిచూస్తుండగా ఈ ఘటన జరిగిందని కొల్వాలి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆర్ఎన్ రాయ్ వెల్లడించారు. స్టేషన్‌లో యువతిని ఒంటరిగా విడిచి భర్త టీ తీసుకువచ్చేందుకు వెళ్లగా ఆమె వద్దకు వచ్చిన నిందితుడు ఆమెకు తాళం ఇచ్చి పార్కింగ్ స్టాండ్ సమీపంలోని మరుగుదొడ్డిని ఉచితంగా వాడుకోవచ్చని చెప్పాడు. ఇక ఆమె టాయ్‌లెట్‌లోకి వెళ్లగా నిందితుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు.

## కాంగ్రెస్‌లో కూటమి కడుతున్న సీనియర్లు

రేవంత్ రాకను జీర్ణించుకోలేక పోతున్న నేతలు ● ఎలాగైనా రేవంత్‌ను తొలగించేలా చర్యలకు పదను



హైదరాబాద్,మార్చి 21(ఆర్ఎన్ఎ): రాష్ట్ర కాంగ్రెస్‌లో అసమ్మతి కొత్తదేమీ కాకున్నా..పిసిసి చీఫ్‌గా రేవంత్ రెడ్డి నియామకాన్ని పెద్దలు ఎవరూ జీర్ణించుకోవడం లేదు. రేవంత్ టిడిపి నుంచి రావడం..కాంగ్రెస్‌లో చేరడం..పిసిసి చీఫ్పదవిని కొటకటేయడం అంతా ఓ ప్రణాళిక ప్రకారం సాగింది. దీనికితోడు కాంగ్రెస్‌లో సీనియర్లను పక్కనపెట్టి రేవంత్‌కు పిసిసి చీఫ్ కట్టబెట్టడంతో మొదలయిన అసంతృప్తి పురుగు తొలచినట్లుగా తొలుస్తోంది. పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు మొదలు ప్రతి ఒక్కరూ దీనిని జీర్ణించుకోవడం లేదు. అలాగే ఆయనను తొలగించాలని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మరికొందరయితే సర్దుకుపోయే ధోరణిలో ఉన్నారు. ఇటీవల ఉత్తరాది ఎన్నికల్లో ఓటమితో సోనియా దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టారు. ఇదే అదనుగా తెలంగాణలోనూ రేవంత్‌ను తప్పించాలన్న నిరసనలకు కాంగ్రెస్ సీనియర్లు ప్రాణం పోసారు. విహెచ్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నేతలు కొందరు ఓ హోటల్‌లో సమావేశమయి తమ నిరసన గళాన్ని గట్టిగానే వినిపించాలని నిర్ణయించారు. అయితే వీహెచ్.. మంత్రి హరీశ్‌రావును కలిసినట్లు, (మిగతా 3వ పేజీలో)

## బోధన్‌లో కొనసాగుతున్న బంద్

- ముందస్తుగా కొందరు నేతల అరెస్ట్
- శివాజీ విగ్రహం ఏర్పాటుతో ఉద్రిక్తత
- ప్రత్యేక చర్యలతో బందోబస్తు నిర్వహించిన పోలీసులు

**నిజామాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** జిల్లాలోని బోధన్‌లో నిన్న ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుతో మొదలైన ర్తతో పట్టణంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. విగ్రహాన్ని శివసేన, బీజేపీ నేతలు ఏర్పాటు చేశారు. దీనిపై ఒక వర్గం నేతలు అభ్యంతరం తెలిపారు. దీంతో ఆదివారం పరస్పరం రాళ్ల దాడులకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జి చేసి, టీయర్ గ్యాస్‌ను కూడా వదిలారు. దీంతో ఆందోళన కారులు అక్కడినుంచి వెళ్లిపోయారు. అయితే సోమవారం బోధన్ బంద్‌కు బీజేపీ పిలుపునిచ్చింది. ప్రస్తుతం బంద్ పిలుపు నేపథ్యంలో బోధన్‌లో ప్రత్యేక పోలీసు బలగాలు రంగంలోకి దించారు. ఈ సందర్భంగా సీపీ నాగారాజు మాట్లాడుతూ.. బోధన్ లో ప్రశాంతంగా బంద్ కొనసాగు తోందన్నారు. ఆందోళనకు సంబంధించి 10 మంది అరెస్ట్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

## కెబిఆర్ పార్కులో మొక్కలు నాటిని చీఫ్ జస్టిస్

వాతావరణ పరిరక్షణ ప్రధాన లక్ష్యమని వెల్లడి



**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కులో ప్రపంచ అటవీ దినోత్సవ ఉత్సవాలను నిర్వహించారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ పీ నవీన్ రావు, రాజ్యసభ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొని మొక్కలు నాటారు. పార్క్ ఖాళీ స్థలంలో చీఫ్ జస్టిస్ మర్రి మొక్కను నాటారు. ఈ సందర్భంగా అటవీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ మార్పులను ఎదుర్కోవడానికి విరివిగా మొక్కలు నాటడమే సరైన మార్గం అని ఆయన పేర్కొన్నారు.

## జగ్గారెడ్డికి షాకిచ్చిన కాంగ్రెస్ పార్టీ

అదనపు బాధ్యతల నుంచి తొలగిస్తూ ఆదేశాలు



**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** ఎమ్మెల్యే జగ్గారెడ్డికి కాంగ్రెస్ షాకిచ్చింది. జగ్గారెడ్డికి అదనంగా ఉన్న పార్టీ బాధ్యతలను టీపీసీసీ తొలగించింది. పార్లమెంట్ నియోజక వర్గాల బాధ్యతలు, అనుబంధ సంఘాల బాధ్యతల నుంచి ఆయనను టీపీసీసీ తప్పించింది. స్వతంత్రంగా ఉంటానని గతంలో హైకమాండ్‌కు జగ్గారెడ్డి లేఖ రాశారు. రేవంత్ రెడ్డికి టీపీసీసీ బాధ్యతలు అప్పగించనప్పటి నుంచి జగ్గారెడ్డి గుర్రుగా ఉన్నారు.

## టెర్రర్ కారిడార్ ఏర్పాటులో ఎంఐఎం

ఎంఐఎంకు సహకరిస్తోంన్న టిఆర్ఎస్

మండిపడ్డ బిజెపి నేత మురళీధర్ రావు



**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** హైదరాబాద్ నుంచి ఇస్లామాబాద్ వరకు ఎంఐఎం టెర్రర్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తోందని బీజేపీ జాతీయ నేత మురళీధరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీకి మద్దతు ఇస్తున్న (మిగతా 3వ పేజీలో)

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# వేసవి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి !



వేసవి ప్రవేశించిందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. అలాగే అనేకమైన వేసవి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వీటి నుంచి తక్షణం అప్రమత్తం కావాల్సి ఉంది. ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడా అప్రమత్తం గా ఉండాల్సిందే. ప్రధానంగా నీటి వృధాను అరికట్టాలి. అగ్నిప్రమాదలు జరక్కుండా చూసుకోవాలి. అడవుల్లో కార్చిచ్చు ప్రమాదాలు రాకుండా అధికారులు జాగ్రత్త పడాలి. ఇకపోతే ఎండల తీవ్రత నుంచి ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. మరీ ముఖ్యంగా ఈతరాని పిల్లలు కాలువలు, నదులు, చెరువుల వైపు వెళ్లకుండా ఆయా కుటుంబాలు జాగ్రత్తగా ఉండాలి. పిల్లలను గాలికి వదిలేస్తే వారు ఏ చెరువులోనో ఈతకని వెళ్లి మృత్యువాత పడ్డాక విచారించి లాభం లేదు. గుడిసెలు ఉన్న వారు తమ గుడిసెలు తగులబడకుండా చూసుకోవాలి. ఇక ప్రధానంగా అందరూ ఎదుర్కొనే సమస్య మంచినీటి సమస్య. ఏటా ఎండాకలం వచ్చిందంటే మంచినీటికి దిక్కు ఉండడం లేదు. వాననీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినియోగం జరిగివుంటే దేశంలో కరువు తాండవించేది కాదు. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకునిరావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని వాడుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. ఈ సమస్య రాగానే ఉభయరాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టుల వారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్దాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూను కోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కులెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాల ను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి. ఈ క్రమంలో ఏటా నీటి సమస్యలపై ముందే జాగ్రత్తలు వహించే బాధ్యత ప్రభుత్వాలదే. అలాగే ప్రజలు కూడా తమవంతుగా అన్నీ ప్రభుత్వమే చూసుకుంటున్న ధోరణి నుంచి బయటపడాలి. నీటి సద్వినియోగంతో పాటు వృధాను అరికట్టాలి. అలాగే వేసవి ప్రమాదాల బారిన పడకుండా జాత్రత్త వహించాలి.

ఎడిటర్

## రైతులకు అండగా ఉంటాం



**నిజామాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** సిఎం కెసిఆర్ హామీ ఇచ్చినందున పసుపు రైతులు కొంత ఓపిక పట్టాలని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కరించడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. రైతులకు అండగా కెసిఆర్ నిలిచారని అన్నారు. ఎర్రజొన్న రైతులకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా కేసీఆర్ నిరంతరం ఆలోచిస్తారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు ఆగమాగం చేస్తే మీరు ఆగం కావొద్దంటూ హితబోధ చేస్తునే పసుపు రైతుల మేలు కోసం, గిట్టుబాటు ధర కోసం పసుపును తెలంగాణ బ్రాండ్ పేరుతో మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి దేశవ్యాప్తంగా ఎగుమతి చేసే ప్రణాళికలు చేస్తున్నామని ప్రకటించడం పసుపు రైతుల్లో కొండంత ధీమాను పెంచింది. రైతులు కూడా ఆలచనతో సాగాలని అన్నారు.

## కాంగ్రెస్‌లో కూటమి కడుతున్న సీనియర్లు

(మొదటి పేజీ తరువాయి..) ఆ తరువాతే ఈ భేటీ జరుగుతున్నట్లు వార్తలు రావడంతో హైడ్రామా చోటుచేసుకుంది. వీహెచ్ నుంచి ఆహ్వానం అందిన వారితో ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులు బోసురాజు, శ్రీనివాస్ కృష్ణన్ ఫోన్ చేసి మాట్లాడారు. ఏదైనా ఉంటే పార్టీ ఫోరంలో మాట్లాడుకోవాలే తప్ప ఇలాంటి సమావేశాలు పెట్టవద్దని సూచించారు. దీంతో పలువురు సీనియర్ నేతలు సమావేశానికి దూరంగా ఉన్నారు.వీహెచ్‌తో పాటు సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, శ్యాంమోహన్, కమలాకర్ రావు తదితరులు హాజరయ్యారు. అయితే పలువురు సీనియర్లు ముఖం చాటేయడంతో సమావేశాన్ని అర్ధాంతరంగానే ముగించారు. మరోవైపు ఈ భేటీని రేవంత్ వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. హరీశ్‌ను కలవగానే సీనియర్ల భేటీ మొదలైందని, అసలు హరీశ్‌ను కలవాల్సిన అవసరం వీహెచ్‌కు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అయితే ఇది అసమ్మతి సమావేశం కాదని, తమను అసమ్మతి వర్గం అనుకుంటే తప్పు అని మర్రి శశిధర్‌రెడ్డి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. పార్టీ విధేయులుగా మూడేళ్లుగా తాము ఇలా కలుసుకుంటూనే ఉన్నామని తెలిపారు. సోనియా నాయకత్వంపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. పార్టీలో సంస్థాగత లోపాలు గుర్తించి మార్పులు చేర్పులు చేయాలని అన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నిక పరిస్థితి రాష్ట్రంలో ఇంకెక్కడా రావద్దన్నదే తమ ఉద్దేశమని, ఈ సమావేశం ఎవరికీ విరుద్ధం కాదని స్పష్టం చేశారు. ఇక మరోనేత జగ్గారెడ్డి ముందు నుంచీ కాంగ్రెస్ చీఫ్‌రేవంత్ తీరుపై మండిపడుతున్నారు. తనపట్ల కాంగ్రెస్‌లో సరయిన గగౌరవం పాటించడం లేదన్నది ఆయన విమర్శగా ఉంది. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారని ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆరోపించారు. ఆయన పార్టీ లైన్‌లో పనిచేయడంలేదన్నారు. కాంగ్రెస్సు గెలిపించే శక్తి రేవంత్‌కు ఉంటే.. తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని, సంగారెడ్డిలో పార్టీ తరపున అభ్యర్థిని నిలబెట్టి గెలిపించాలని సవాల్ విసిరారు. రేవంత్‌కు సమర్థత లేదని హుజూరాబాద్ ఎన్నికల ఫలితాన్ని వీరు హైకామండ్‌కు వివరిస్తున్నారు. ఇదే సందర్భంలో తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం ఎవరికీ లేదన్నారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినా కాంగ్రెస్ పార్టీకి, సోనియా, రాహుల్ గాంధీలకూ విధేయునిగానే ఉంటానని తెలిపారు. షోకాజ్ నోటీసు ఇస్తే తగిన సమాధానం చెబుతానని, సస్పెండ్ చేస్తే రోజుకో బండారం బయటపెడతానని హెచ్చరించారు. రేవంత్ వర్గంసీనియర్ల భేటీ లక్ష్యంగా రేవంత్ వర్గం నేతలు అద్దంకి దయాకర్, ఈరవత్రి అనిల్, బెల్లయ్యనాయక్, మానవతారాయ్ విమర్శనాస్త్రాలు సంధించారు. గాంధీభవన్‌లో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావుతో వీహెచ్ భేటీ అయిన విషయాన్ని ప్రస్తావించారు. తమ పార్టీ సీనియర్ నేత వీహెచ్‌ను రహస్యంగా ఎందుకు కలిశారో హరీశ్ చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పక్కన పెట్టి కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసే పనిలో బీజేపీ, టీఆర్ఎస్‌లు పడ్డాయని ఆరోపించారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే కోవర్టులను కార్యకర్తలు తన్ని తరిమేస్తారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలున్న తరుణంలో సీనియర్లు పార్టీ శ్రేయస్సు గురించి ఆలోచించాలని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి సూచించారు. మొత్తగా ఇప్పుడు కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలను పరిశీలిస్తే రేవంత్ పార్టీ అధ్యక్షుడు కావడం వారికిమింగుడు పడడం లేదు.

# ధాన్యం కొనుగోళ్లపై టీఆర్ఎస్ అబద్ధాల ప్రచారం

- గతంలో పార్లమెంట్ వేదికగా స్పష్టత ఇచ్చాం
- యాసంగిలోనూ నిబంధనల మేరకు రా రైస్ సేకరణ
- ప్రజలను తప్పదోవ పట్టించే యత్నమన్న బండి సంజయ్
- వర్షాలతో నష్టపోయిన పసుపు రైతులను ఆదుకోవాలన్న ధర్మపురి



న్యూఢిల్లీ, మార్చి 21 (ఆర్ఎన్ఎ): తెలంగాణలో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అస్పష్టత లేదని కేంద్ర వాణిజ్య, ఆహార, ప్రజా పంపిణీ వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మరింత స్పష్టత ఇచ్చారు. లెక్క ప్రకారం కొనాల్సిన ధాన్యం కొంటామని అన్నారు. యాసంగి సీజన్ లోనూ కచ్చితంగా తెలంగాణ నుండి రా రైస్ కొనుగోలు చేస్తామని ప్రకటించారు. రైతులను ఆదుకోవడం తమ కనీస బాధ్యతని పీయూష్ గోయల్ చెప్పారు. దురదృష్టవశాత్తు రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో కేంద్రానికి సహకరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎంపీలు ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను కలిశారు. కేంద్ర ప్రభుత్వం యాసంగి ధాన్యం కొనుగోలు చేయకుండా తెలంగాణకు అన్యాయం చేస్తోందంటూ టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని బదనాం చేస్తున్న విషయాన్ని వివరించారు. అసలు రా రైస్ కొనబోమని చెప్పిందెవరు? దేశవ్యాప్తంగా బియ్యం ప్రొక్యూర్ చేస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు ఆపుతాం? పక్కా రా రైస్ కొంటాం. రైతులకు ఇబ్బంది కాకుండా చూడటం మా కనీస బాధ్యత. అసలు గతంలో ఇస్తానన్న బియ్యం ఇంతవరకు తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనేలేదు. అయినా దేశంలో ఎక్కడా లేని సమస్య తెలంగాణ లోనే ఎందుకు వస్తోందన్నారు. పార్లమెంట్ సాక్షిగా గతంలోనే టీఆర్ఎస్ లేవనెత్తిన అంశాలన్నింటికీ సమాధానమిచ్చినట్లు వెల్లడించారు. ఇకపై భవిష్యత్తులో తెలంగాణ నుండి బాయిల్డ్ రైస్ పంపబోమని రాష్ట్ర ప్రభుత్వమే సంతం చేసింది కదా.. మళ్లీ వచ్చిన ఇబ్బంది ఏమిటని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. సమావేశానంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం రా రైస్ కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారని చెప్పారు. రాజకీయ లబ్ది కోసం కేసీఆర్ ప్రభుత్వం బీజేపీని బదనాం చేయడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. గతంలోనూ ఇదే అంశంపై కేంద్రాన్ని బదనాం చేసేందుకు పార్లమెంట్ లో టీఆర్ఎస్ ఎంపీలు, ఢిల్లీకి వచ్చి రాష్ట్ర మంత్రుల బృందం రకరకాల డ్రామాలాడి భంగపడ్డ విషయాన్ని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు. మళ్లీ యాసంగి పేరుతో టీఆర్ఎస్ కొత్త డ్రామాలకు తెరదీసిందని విమర్శించారు. పసుపు రైతులకు పరిహారంపై కేంద్ర మంత్రితో ధర్మపురి అరవింద్ చర్చించారు. అకాల వర్షాల కారణంగా గతేడాది పసుపు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విషయంపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో చర్చించారు. కేంద్ర మంత్రిని కలిసిన సందర్భంగా ఈ అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అరవింద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సైతం ఫసల్ బీమా అమలు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన పసుపు రైతులకు పరిహారం అందించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు పంపితే కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ ఇచ్చారు.

## టెర్రర్ కారిడార్ ఏర్పాటులో ఎంఐఎం

(మొదటి పేజీ తరువాయి..) టిఆర్ఎస్ దీనిని గమనించడం లేదంటూ మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఎంఐఎంతో టిఆర్ఎస్ కుమ్మక్కయ్యిందని ఆరోపించారు. నిజామాబాద్, భైంసా, నిర్మల్, బోధన్ ప్రాంతాలను ఉగ్రవాదానికి అడ్డాగా మార్చారని మురళీధర్ మండిపడ్డారు. దీనికి టీఆర్ఎస్, పోలీసులు సహకరిస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్, ఆదిలాబాద్‌లో లవ్ జిహాద్ కేసులలో పురోగతి లేదన్నారు. బోధన్‌లో హిందులను అక్రమ అరెస్టులు చేశారని మండిపడ్డారు. అసలు తెలంగాణ భారతదేశంలో ఉందా లేదా పాకిస్థాన్‌లో ఉందా.. అంటూ ఈ సందర్భంగా బీజేపీ నేత ప్రశ్నించారు. టీఆర్ఎస్, ఎంఐఎం కలిసిపోయి కుట్రలు చేస్తున్నాయన్నారు. మొన్న నిర్మల్... నిన్న భైంసా... నేడు బోధన్ వరకు ఉగ్రవాదుల కారిడార్‌గా మారుస్తున్నారని విమర్శించారు. మతోన్మాద, ఉగ్రవాద కార్యకలాపాలకు కారణం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. హిందువుల ప్రాణాల, ఆస్తుల నష్టానికి కేసీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హోంమంత్రి మహమూద్ ఆలీ రోహింగ్యాలకు సహకరిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నుండి హిందులు వలసలు ఎందుకు జరిగాయని నిలదీశారు. 1970 తర్వాత ఎందుకు హిందువుల సంఖ్య తగ్గిందో తెలియాలన్నారు. త్వరలో 'కాశ్మీర్ ఫైల్స్'లాగా 'హైదరాబాద్ ఫైల్స్' కూడా వస్తోందని మురళీధరరావు అన్నారు.

## 23 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

### ప్రకటించిన ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 23 నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రాక్టికల్ పరీక్షల విషయంలో ఏవైనా సందేహాలుంటే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించొచ్చని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉండనుంది. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 040-24600110గగా ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా మే 6వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సవరించిన పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఫస్టియర్ పరీక్షలు 6 నుంచి మే 23వ తేదీ వరకు, సెకండియర్ పరీక్షలు 7 నుంచి 24 వరకు కొనసాగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు.

# రాష్ట్రాలకు..రాష్ట్రాలకు వేర్వేరు విధానాలు సరికాదు

ధాన్యం సేకరణపై జాతీయ విధానం రావాలి
వన్ నేషన్ వన్ రేషన్ మాదిరిగానే..
వన్ నేషన్ వన్ ప్రొక్యూర్‌మెంట్ ఉండాలి
ధాన్యం సేకరించి..నిల్వ చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే
నేడు కేంద్రమంత్రిని కలువనున్న మంత్రుల బృందం
కేంద్రం దిగిరాకుంటే తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమిస్తాం
తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కెసిఆర్



**హైదరాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** ఆహార ధాన్యాల సేకరణలో దేశమంతా ఒకే విధానం ఉండాలని సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారు. ధాన్యం సేకరణలో జాతీయవిధానంతో ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ముగిసిన అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సుదీర్ఘమైన చర్చ తర్వాత రాష్ట్రంలో పండిన పండబోయే యాసంగి వరి ధాన్యాన్ని పంజాబ్ తరహాలో కేంద్రంలో కొనుగోలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించామని అన్నారు. వన్ నేషన్ వన్ రేషన్ మాదిరిగానే వన్ నేషన్ వన్ ప్రొక్యూర్‌మెంట్ ఉండాలని కేంద్రాన్ని స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాం. ఆహార ధాన్యాల సేకరణ విషయంలో దేశమంతా ఒకే పాలసీ ఉండాలి. పంజాబ్‌కు ఒక నీతి, గుజరాత్‌కు ఒక నీతి, తెలంగాణకు ఒక నీతి ఉండదు. ఇది రైతుల జీవన్మరణ సమస్య.. ఆ పంట సేకరించే విషయంలో ఇబ్బంది పెట్టొద్దు. కొన్ని రాష్ట్రాలు ఉద్యమించాయి కాబట్టి.. 100 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేశాయని కేసీఆర్ గుర్తు చేశారు. మంగళవారం మంత్రుల బృందం, ఎంపీలు పార్లమెంట్‌కు వెళ్లి, ఆహార మంత్రిని తెలంగాణ రైతుల పక్షాన కలుస్తారు. కేంద్రం సూచన మేరకు, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సూచన మేరకు రైతులు పంటల మార్పిడి చేశారు. గతంలో 55 లక్షల ఎకరాల్లో వరి పంట ఉంటే,ఈ సారి 35 లక్షల ఎకరాల్లో ఉందన్నారు. దీంట్లో 3 లక్షల ఎకరాల్లో సీడ్ కోసం వరిని ఉత్పత్తి చేశారు. మరొక రెండున్నర లక్షల ఎకరాల్లో తినడానికి వాడుకుంటారు. 30 లక్షల ఎకరాల్లో పండించిన వరి అమ్మాల్సి ఉంటుంది. పంట మార్పిడి కింద వరి ఉత్పత్తిని తగ్గించగలిగామని కేసీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆహార రంగంలో అన్ని దేశాలు కూడా స్వాలంబన ఉండాలని కోరుకుంటాయి. భారతదేశంలో కూడా ఫుడ్ సెక్టార్ ముఖ్యమైంది కాబట్టి.. ప్రపంచ జనాభాలో భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో దేశంలో ఆహార కొరత రాకుండా ఉండేందుకు ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తెచ్చారు. ఈ క్రమంలో కేంద్రం ధాన్యం సేకరించి, నిల్వ చేయాల్సి ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో ఒక వేళ ఎక్కువ పంట మొత్తంలో వస్తే.. కేంద్రమే భరించి సేకరించాలి. ఆ బాధ్యత నుంచి కేంద్రం తప్పించుకోకూడదన్నారు. కేంద్రం సాయం లేకపోయినా, కొత్త రాష్ట్రమైనప్పటికీ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టి, భూగర్భ జలాలు పెంచుకుని మంచి ఉత్పత్తులు సాధిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుల ముఖాల్లో వెలుగులు వచ్చాయి. ఆత్మహత్యలు తగ్గాయి. ప్రశాంత వాతావరణం ఉంది. ఈ క్రమంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా యాసంగి కాలంలో వచ్చే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కనీస మద్దతు ధర నిర్ణయించేంది బియ్యానికి కాదు.. వరి ధాన్యానికి. ఎంఎస్పీ ప్రకారమే పంజాబ్‌లో సేకరిస్తున్నారు. అదే పద్ధతిలో మా వడ్లను కూడా కొనాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ధాన్యం సేకరించే వరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. ధాన్యం సేకరణ విషయంపై కేంద్రంతో చర్చించేందుకు రేపు మంత్రుల బృందం, ఎంపీల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆహారశాఖ మంత్రిని కలిసి, మెమోరాండం అందజేస్తారన్నారు. వాళ్లు సమ్మతిస్తే సంతోషం.. సమ్మతించని పక్షంలో ఎంతని పోరాటానికైనా సిద్ధం కావాలని సమావేశం నిర్ణయించిందని పేర్కొన్నారు. 'ఈ పోరాటం ఆషామాషీగా ఉండదు. మాటలు, పేపర్ స్టేట్‌మెంట్లుగా ఉండదు.. యాక్షన్ ఓరియెంటెడ్‌గా ఉంటది. చాలా పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యయుతంగా టీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ ప్రజలకు వెన్నతో పెట్టిన విద్య. తెలంగాణ ఉద్యమ స్థాయి ఎంత ఉధృతంగా ఉండెనో.. అంత ఉధృతంగా పోరాటం చేస్తాం. ఖచ్చితంగా కేంద్రం అల్టిమెట్‌గా తీసుకునే వరకు విశ్రమించే ప్రశ్న ఉత్పన్నం కాదు. అదే పద్ధతిలో తెలంగాణలోని యావత్ గ్రామ పంచాయతీలు, మండల పరిషత్, జడ్పీలు, మున్సిపల్, ఇతర సంస్థలు, మార్కెట్ కమిటీల్లో తీర్మానం చేసి ప్రధానికి పంపిస్తాం. అప్పటికే తీసుకుంటారని భావిస్తున్నాం. అలా కానీ పక్షంలో వందకు వందశాతం ఉద్యమిస్తాం. ఎంత వరకైనా పోరాడుతాం. గతంలో పంజాబ్ రైతులను ఏడిపించిన అనేక కేంద్ర ప్రభుత్వాలు.. చాలా పోరాటాల తర్వాత వందశాతం ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్ వచ్చింది. ఇక్కడ సమాంతరంగా పంజాబ్ మాదిరిగా వందశాతం ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్ వచ్చే వరకు పోరాటం చేస్తాం. దాన్ని వదిలే ప్రశ్నే లేదు' అని కేసీఆర్ స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో మంత్రులు, పార్టీ నేతలు పాల్గగొన్నారు.

## ముంబైలో నకిలీ డాక్టర్ బండారం బట్టబయలు

**ముంబై, మార్చి 21 (అక్షర వెలుగు):** ముంబైలోని శివ్‌షాహీ ఏరియాలో డాక్టర్‌గా ప్రాక్టీస్ చేస్తున్న సుకేష్ గుప్తా నకిలీ అని తేలింది. నాలుగేళ్ల పాటు అంతా సజావుగా సాగింది. చివరకు పాపం పండింది. ఆ నకిలీ డాక్టర్ బండారాన్ని పోలీసులు బయట పెట్టారు.

# కెసిఆర్ కుటుంబ పాలనపై పోరాటం

తెలంగాణలో బిజెపి సునామీ తప్పదు
నిలువరించడం ఎవరితరం కాదన్న తరుణ్ చుగ్



**వికారాబాద్, మార్చి 21 (అక్షర వెలుగు):** కేసీఆర్ మంత్రివర్గంలో 420లు ఉన్నారని బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జి తరుణ్ చుగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీజేపీ సునామీ రావడం ఖాయం అన్నారు. దీనిని ఆపే వాళ్లు ఎవరూ లేరు. కేసీఆర్ ఆశలు గాలిలో మేడల్లా కూలిపోవడం ఖాయం అంటూ కేసీఆర్ పాలనపై నిప్పులు చెరిగారు. వికారాబాద్ జిల్లా బీజేపీ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఏ ఒక్క హామీని కూడా కేసీఆర్ అమలు చేయలేదని, కేసీఆర్ కుటుంబానికి మాత్రం అన్నీ దక్కాయన్నారు. తెలంగాణ కోసం అనేక మంది యువకులు బలిదానం చేసుకున్నారు .. కానీ లబ్ధిమాత్రం కల్వకుంట్ల కుటుంబానికే దక్కిందన్నారు. బీజేపీ కార్యకర్తలు సమిష్టిగా పోరాడి కేసీఆర్‌ను గద్దె దించాలి. అవినీతి కుటుంబ పాలనను ఓడించి అంతా కలిసి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడాలన్నారు తరుణ్ చుగ్. కేసీఆర్ విశ్వాస ఘాతుకం నుండి ప్రజలను కాపాడాలన్నారు. ప్రజాస్వామ్యయుతంగా కుటుంబ అవినీతి పాలనను అంతమొందించేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. ప్రతి ఒక్కరు గల్లీ గల్లీ, వార్డ్ వరకు , శక్తి కేంద్రం వరకు వెళ్లి అందరినీ సంఘటితం చేయాలి. బీజేపీ ఎలా తెలంగాణ ప్రజలకు న్యాయం చేస్తుందో చెప్పాలి. ప్రజలకు న్యాయం చేసేందుకు బీజేపీ అతి పెద్ద ఆందోళన చేపట్టబోతోంది. అందరికీ న్యాయం జరిగేలా చేస్తాం. తెలంగాణ ప్రజల్ని కేసీఆర్ సర్కార్ మోసం చేసింది. తెలంగాణ వస్తే బ్రతుకులు బాగుపడతాయని కేసీఆర్ చెప్పారు. లాఠీ దెబ్బలు యువకులు తింటే .. లబ్దిమాత్రం అమరికా నుండి వచ్చిన కేటీఆర్ కు దక్కింది. తెలంగాణ ఉద్యమంతో కనీసం సంబంధం లేని పదిమంది తెలంగాణలో అధికారం చెలాయిస్తున్నారు. కేసీఆర్ టీఆర్ఎస్ లో ప్రజాస్వామ్యం లేకుండా చేసాడు. సర్కార్ లో ఉన్నాం కాబట్టి టీఆర్ఎస్ లో ఉన్నాం అంటున్నారు టీఆర్ఎస్ నేతలు. పార్టీలో కనీసం స్వేచ్ఛగా గాలి పీల్చే పరిస్థితి లేదంటున్నారు అని సంచలన వ్యాఖ్యలు చేశారు తరుణ్ చుగ్. తెలంగాణ అభివృద్ధి కోసం కాదు.. రాష్ట్రంను దోచుకునేందుకు రోజుకో కొత్త ఎత్తుగడ వేస్తున్నారు. టీఆర్ఎస్ నేతలు పార్టీని విడిచి పెట్టాలని చూస్తున్నారు. ఏ గ్రామంలో సామాన్యుడిని అడిగినా ఇది దొంగ ప్రభుత్వం .. ప్రజల కలల పట్ల విశ్వాస ఘాతుకం చేసాడు అని చెబుతారు. తెలంగాణలో రైతులు, యువకులు, మహిళలు, దళితులు నారాజ్ లో ఉన్నారు.. ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. మంత్రులపై ముఖ్యమంత్రి కిచెన్ క్యాబినెట్ పెత్తనం చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి కాకుండా మరింత మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. కుటుంబంలో ఒక్కో విభాగానికి ఒక్కో ముఖ్యమంత్రి ఉన్నారు.. వారంతా దోచుకునేందుకు ఆలోచనలు చేస్తుంటారని తరుణ్ చుగ్ ఎద్దేవా చేశారు.

# డాన్స్ మాస్టర్ ఆదినారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం



**నాగార్జునసాగర్,జ** డాన్స్ మాస్టర్ ఆదినారాయణ కుటుంబానికి స్థానిక శ్రీ విగ్నేశ్వర ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్కెస్ట్రా ద్వారా సేకరించిన పదివేల విరాళాలను సోమవారము శ్రీ విజ్ఞేశ్వర ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు దండు నాగేశ్వర రావు ఆదినారాయణ కుటుంబానికి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా దండు నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వర్గీయ నాంపల్లి ఆదినారాయణ మంచి డాన్స్ మాస్టర్ ని ఆయన చనిపోవడం తో కుటుంబ పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉందని తెలుసుకుని శ్రీ విజ్ఞేశ్వర ఆర్కెస్ట్రా కల బృందంతో పాటల ప్రదర్శన నిర్వహించి వివరాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా ఆదినారాయణ కుటుంబానికి సహాయం చేయదలచిన వారు ఉంటే 9441869277 ఈ ఫోన్ నెంబర్ ను సంప్రదించవచ్చని దండు నాగేశ్వర రావు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, రవి, చంద్రమౌళి, మోహన్ రావు, చందు, ఆనంద పౌలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ పద్మమ్మ యోగిని అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు

మాజీ సర్పంచ్ జాలరి నర్సింహులు



**దోమ, మార్చి 21 (అక్షర వెలుగు):** పరిధిలోని గొడుగోనీ పల్లి గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ పద్మమ్మ యోగిని గారి పల్లకి సేవ ఉత్సవ ఊరేగింపు కన్నుల పండగగా ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్య క్రమంలో గ్రామస్థులు, చూట్టూ ప్రక్కాల పలు గ్రామాల ప్రజలు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీ మానెమ్మ గారి ఆధ్వర్యంలో శ్రీ నాగ మూర్తి స్వామి నిర్వహించారు. మొదటి రోజు వీరాంజనేయ స్వామికి చందన అలంకరణ, అలంకరణ పూజ, భగవద్గీత పారాయణం, రెండవ రోజు అమ్మ గారి పల్లకి సేవ ఊరేగింపు తర్వాత అన్నదాన కార్యక్రమాలు చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 28, 29 తేదీలలో జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

మణుగూరు అఖిలపక్ష పార్టీల పిలుపు.



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 21 (అక్షర వెలుగు):** ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, జాతీయ కార్మిక సంఘాలు, ప్రాంతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన ఈ నెల 28, 29 తేదీలలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీల నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, కాంగ్రెస్ నాయకులు బట్టా.విజయ్ గాంధీ, సిపిఎం మండల కార్యదర్శి, కొడిశపాల. రాములు, టీడీపీ. నియోజకవర్గ నాయకులు, వట్టం. నారాయణ దొర, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మణుగూరు సబ్ డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు మోడీ ప్రభుత్వంకార్మిక చట్టా లను రద్దు చేస్తూ వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఈ నెల 28, 29 తేదీలలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెజరుగుతుందని ఈసమ్మెను విజయవంతం చేయాలన్నారు. బ్రిటిష్ కాలం నుంచి కార్మికులు, పోరాడిసాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేటి ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా అమ్మి వేస్తున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, అసమానతలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి, కార్మిక చట్టాలు అమలు కోసం రైతాంగ పోరాట స్ఫూర్తితో కార్మికవర్గం పోరాడాలని పిలుపుని చ్చారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమపోరాటాల ద్వారానే కార్మిక హక్కులను కాపాడు కోగలమని స్పష్టం చేశారు. కార్మికవర్గం ఈ సమ్మెలో పాల్గొని మోడీ ప్రభుత్వా నికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశం లో వాసిరెడ్డి. చలపతిరావు, ముని గల.శివ ప్రశాంత్, అక్కి. నరసింహారావు,రామానుజవరం సర్పంచ్ బాడిశ. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సర్దార్ రణధీర్ సింగ్ రానా



**కరీంనగర్, మార్చి 21 (అక్షర వెలుగు):**కరీంనగర్ జిల్లాకు చెందిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సర్దార్ రణధీర్ సింగ్ రానా హైదరాబాద్ లోని ఆమ్ ఆద్మీ పార్టీ హెడ్ ఆఫీస్ లో , తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ ఇంద్ర శోభన్ సమక్షంలో పార్టీలో చేరారు ఇంద్ర శోభన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు ఈ సమావేశంలో లో రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ ఇంద్ర శోభన్ మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు మరియు త్వరలో సర్దార్ రణధీర్ సింగ్ రానా కు కరీంనగర్ జిల్లా లో కీలకమైన బాధ్యతలు అప్పగించనున్నారు అని తెలియజేశారు. రాష్ట్ర కమిటీ చైర్పర్సన్ ఇంద్ర శోభన రాష్ట్ర కమిటీ మెంబర్ బుర్ర రామ గౌడ్ మరియు డాక్టర్ అంసారీ కృతజ్ఞతలు తెలిపారు.

మందమర్రి మండల కేంద్రంలో

# ప్రభుత్వ కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




**మందమర్రి, మార్చి 21 (అక్షర వెలుగు):** వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేశారని, ఉద్యోగ నోటిఫికేషన్ లకు నిరుద్యోగులు సన్నద్ధం అయ్యేందుకు మందమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వం కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మందమర్రి పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మండల కేంద్రంలో ప్రభుత్వం కోచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువకులకు ఉచితంగా కోచింగ్ మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు. మండలంలో పోటీ పరీక్షలకు శిక్షణ పొందేందుకు కావాల్సిన కోచింగ్ కేంద్రాలు లేనందున నిరుద్యోగులు అప్పులు చేసి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర దూరప్రాంతాలకు వెళ్లి, శిక్షణ పొందాల్సి వస్తుందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్థానికంగా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

# కాంగ్రెస్ నేత మండ భాస్కర్‌కు మాతృవియోగం



**మందమర్రి, మార్చి 21 (అక్షర వెలుగు):** మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ భాస్కర్ గౌడ్ కు మాతృ వియోగం కలిగింది. ఆయన తల్లి రాజమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించి, భాస్కర్ ను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నూకల రమేష్, పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి జీవన్ కుమార్, క్యాతన్ పల్లి పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, సీనియర్ నాయకులు పుల్లూరి లక్ష్మణ్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువెట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు సునార్కర్ రాంబాబు, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# టీ కార్నర్ మరియు బేకరీ ప్రారంభం




**కరీంనగర్, మార్చి 21 (అక్షర వెలుగు):** కరీంనగర్ లో ఉమ్మాన్పుర లో టీ కార్నర్ మరియు బేకరీ ప్రారంభిం చబడినది. దీని యజమాని ఎండి బషీరుద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ స్ట్రీట్లో ప్రజలకు అందుబాటులో టీ కార్నర్ పేరుతో టీ అండ్ బేకరీ హోటల్‌ను ప్రారంభిం చామని దీనిలో మంచి టీ మరియు బేకరీ ఐటమ్స్, కూల్ కేక్, పేస్ట్రీస్, సెల్ఫీ స్పాట్, సెలబ్రేషన్ హాల్ అందిస్తున్నాము అని అన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డ్రైవింగ్ ఉచిత శిక్షణ

**మందమర్రి, మార్చి 21 (అక్షర వెలుగు):** మందమర్రి పట్టణ పరిసర ప్రాంత యువకులకు సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వోల్వో డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ వరప్రసాద్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలోని ఉద్యోగులు మాజీ ఉద్యోగులు, భూనిర్వాసితుల పిల్లలు, పట్టణ, పరిసరా ప్రాంత యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయి ఉండి, హెవీ మోటర్ వెహికిల్ లైసెన్స్ కలిగి, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తిగల యువకులు ఏరియాలోని ఎంవిటిసి లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఎమ్మెల్యే బాల్క సుమన్ కృషితోనే అభివృద్ధి పనులు



**మందమర్రి, మార్చి 21 (అక్షర వెలుగు):** స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషితోనే శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మందమర్రి మండల జడ్పిటిసి వేల్పుల రవి పేర్కొన్నారు. మందమర్రి మండలం లోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 8లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేల్పుల సాగర్, పంచాయతీ కార్యదర్శి కొండా ప్రశాంత్, వార్డు సభ్యులు వేముల సతీష్, నాపూరి రాజకుమార్, కోఆప్షన్ సభ్యురాలు శోభారాణి, నాయకులు రవి, శ్రీనివాస్, మహిళ నాయకురాలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అందుగుల పేట గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను మండల జడ్పిటిసి వేల్పుల రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఎల్ రాజ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు చాంద్, రాజు, శంకర్, చక్రపాణి, హనుమంత్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు చిప్పకుర్తి అఖిల్, గ్రామ పెద్దలు, టిఆర్ఎస్ నాయకులు అరవింద్, అభిలాష్, శివ, టి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేలా చర్యలు చెపట్టాలి

నీటిని డబుల్ ఫిల్టరైజేషన్ చేయాలని యాజమాన్యానికి అదేశాలు

కలుషిత నీటి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి, మార్చి 21 (అక్షర వెలుగు):** సింగరేణి యాజమాన్యం కార్మిక కాలనీల్లో స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా చేసేలా చర్యలు చెపట్టాలని... నీటిని డబుల్ ఫిల్టరైజేషన్ చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, సింగరేణి యాజమాన్యానికి అదేశించారు. గోదావరిఖనిలోని పలు కార్మిక కాలనీలలో సరఫరా అయిన కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురై సింగరేణి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పరామర్శించారు. ఉదయాన్నే ఆసుపత్రికి చేరుకొని ప్రతి వార్డు తిరుగుతూ చికిత్స పొందుతున్న వారిని అస్వస్థతకు గురైన కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గత రెండు మూడు రోజులుగా కార్మిక కాలనీలలో సరఫరా అయిన నీటి మూలంగానే పలువురు అస్వస్థతకు గురైనట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే ఆయా కాలనీలలో సరఫరా కోసం వినియోగిస్తున్న మంచినీటి ట్యాంకులను పరిశీలించాలని, తగిన విధంగా శుభ్రం చేయాలని ఆదేశించామన్నారు. అలాగే గోదావరి నీటిని శుద్ధి చేసి, మిషన్ భగీరథ పథకం కింద తాము సరఫరా చేస్తున్న మాదిరిగా సింగరేణి కార్మికులకు సరఫరా చేసే నీటిని సైతం పలు అంచెల విధానంతో ఫిల్టర్ చేసి కార్మిక కాలనీలకు సరఫరా చేయాలని సింగరేణి యాజమాన్యానికి సూచించామన్నారు. నీటి మూలంగా ఎక్కువగా డయేరియాతోనే బాధితులు ఇబ్బంది పడుతున్నట్లుగా వైద్యుల ద్వారా తెలిసిందని ఆసుపత్రిలో తగిన చికిత్స అందుతోందన్నారు. సరఫరా అయిన నీటిని ల్యాబ్ టెస్టింగ్ కోసం పంపించాలని, ఈ సంఘటనపై ఒక విచారణ కమిటీ వేయాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేసారు. మరోమారు ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని స్థానిక సింగరేణి అధికారులను ఆదేశించామన్నారు. ఏది ఏమైనప్పటికీ సరఫరా అవుతున్న నీటిని ప్రతి ఒక్కరు కాచి, వడకట్టి తీసుకోవడమే శ్రేయస్కరమన్నారు. ఆయన వెంట నగర డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు దేవి లక్ష్మీ నర్సయ్య, మల్లేష్ తదితరులున్నారు.

# ఉద్యోగ ఖాళీలపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి




**మంచిర్యాల, మార్చి 21 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఖాళీలపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ ప్రకటన చేయడం జరిగిందని, ఎన్ని ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, ఎంత మంది నిరుద్యోగులు ఉన్నారన్న విషయాలపై స్పష్టత ఇవ్వకుండా, కేవలం తూతూమంత్రంగా, నిరుద్యోగులను మోసం చేయడం కోసమే ఉద్యోగ నియామకాల ప్రకటన చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్నారని, లక్షలో నిరుద్యోగులకు ఉంటే 90వేల ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం, మిగిలిన నిరుద్యోగులకు ఏమి చేయాలో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ నియామకాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రెండు నెలల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయాలని, జీవనభృతి కోసం నెలకు ఐదు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డీఎస్ జిల్లా నాయకులు సబ్బని అరుణ్, రాజశేఖర్, కె రవితేజ, బెడ్డల విశ్వతేజ, ఆకాష్, సంబోజి రాజేష్, సోహెల్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో డ్రంక్ & డ్రైవ్



**భద్రాద్రి కొత్తగూడెం, మర్చి 21( అక్షర వెలుగు):** మణుగూరు పూల మార్కెట్ ఏరియా లో సబ్ ఇన్స్పెక్టర్ పి. వి. యన్ రావు, సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్లు, వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సు లేకుండా డ్రైవింగ్ చేస్తున్న పలువురు వ్యక్తులకు చలాన్లు విధించారు. అధికంగా మద్యం తాగి కారు డ్రైవ్ చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, ఆ వ్యక్తి డ్రైవ్ చేస్తున్న నెంబర్ టిఎస్ 04 ఎప్ఎ 7445 గల కారును సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. యువకులు వాహనదారులు తప్పనిసరిగా వారి వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# ఎల్లమ్మ - పోచమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ



**ఇబ్రహీంపట్నం, మార్చి 21 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ లోని మంగళపల్లి పటేల్ గూడ లో ఎల్లమ్మ, పోచమ్మ అ గుడి నిర్మాణ ఈ కార్యక్రమానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదిభట్ల కౌన్సిలర్ పొట్టి రాములు,12 వ వార్డు కౌన్సిలర్ నారాణి మౌనిక సుధాకర్ గౌడ్, టీ పిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపల్ కౌన్సిలర్ అనురాధ దర్శన్ , పొట్టి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ గుడి నిర్మాణ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ నారాణి మౌనిక సుధాకర్ గౌడ్ ఒక లక్ష రూపాయలు తన వంతు సాయంగా విరాళం అందజేశారు. భగవంతుడు ద అందరినీ చల్లగా చూడాలని ప్రార్థించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భవాని దేవదాస్, ప్రధాన కార్యదర్శి టి, శ్రీనివాస్, సలహాదారులు టీ నరసింహ, ఉపాధ్యక్షులు అశోక్, గౌరవ అధ్యక్షులు కాలె చంద్రయ్య, కమిటీ సభ్యులు భవాని సర్వేష్, ప్రవీణ్, నరేందర్, సురేందర్, గూడూరు వెంకటేష్, జగన్, విశాటి రామ్ రెడ్డి, నరసింహ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక

# పలివెల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**మునుగోడు, మార్చి 21 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా గౌతమ్ కుమార్, శాసన సభ్యులుగా ప్రదీప్తి, విద్యాశాఖ మంత్రిగా గీతిక, ఆర్జెడి గా రక్షిత, జిల్లా కలెక్టర్గా వినూత, జాయింట్ కలెక్టర్ గా పూజ జిల్లా విద్యాశాఖ అధికారి గా సుశ్రుత, డిప్యూటీ డిఇఓ గా అనూష, ఎంపీడీవోగా శ్వేత, మండల విద్యాధికారి గా సిరి, గ్రామ సర్పంచ్ గా కార్తీక్, విద్యా కమిటీ చైర్మన్ గా శివ శంకర్, వారి వారి విధులను సక్రమంగా నిర్వహించి ఆనందోత్సవాలలో మునిగితేలారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూకుట్ల నరసింహ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రఫీ, విద్యా కమిటీ చైర్మన్ పూల వెంకటేశం పాఠశాల ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో విద్యార్థులను ఆకట్టుకున్నారు.

# గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వాక్సినేషన్ ప్రారంభం



**నాగార్జునసాగర్, మార్చి 21( అక్షర వెలుగు):** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారము 12 నుండి 14 సంవత్సరాల మధ్య ఉన్నటువంటి చిన్నారులకు కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ రజనీకాంత్, స్టాఫ్ నర్సులు డానియల్, జ్యోతిక ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, గాయత్రి తదితరులు పాల్గొన్నారు సుమారు 50 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేయడం అయినది.

# బీరప్ప జాతర కళ్యాణ మహోత్సవం

ముఖ్యఅతిథిగా అందోల్ మాజీ శాసనసభ్యులు బాబు మోహన్



**సంగారెడ్డి, అందోల్ మార్చి21 (అక్షర వెలుగు):** నియజకవర్గం చౌటకూర్ మండల కేంద్రంలోని బీరప్ప జాతర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఈరోజు నాలుగు రోజుల సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా అందోల్ మాజీ శాసనసభ్యులు బాబు మోహన్ బీరప్ప దేవాలయానికి వచ్చి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పుల్కల్ టిఆర్ఎస్ నుంచి బీజేపీ లోకి వచ్చిన కార్యకర్త డపూరి రాజేందర్ గారు తిరిగి సొంత గూటికి బిజెపి లోకి వచ్చారు సుల్తాన్పూర్ కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ కుమార్ గౌడ్ బీజేపీ లోకి వచ్చి చేరడంతో వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు బిరప్ప జాతరలో గ్రామంలో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి ఆలయాన్ని దర్శించుకుని గొల్ల కురుమ సంఘ, రాజకీయ నాయకులు, గ్రామంలో ఉన్న యువజన సంఘాలు, పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, ఉమ్మడి పుల్కల్ మండల్ బీజేపీ జెడ్ పి టి సి అభ్యర్థి పర్కాల రాంరెడ్డి ,చౌటకూర్ మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, అందోల్ మండలం అధ్యక్షుడు నవీన్ కుమార్, జోగిపేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి,గొల్ల కురుమ సంఘ సభ్యులు, యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అల్లాదుర్గం వద్ద నేషనల్ హైవే పై ఓపెనింగ్ ఏర్పాటు చేయాలి

అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు కె. బ్రహ్మం



**అందోల్, మార్చి 21(అక్షర వెలుగు):** నియోజకవర్గం అల్లాదుర్గం గ్రామ మరియు పొరుగు గ్రామాల ప్రజలు నేషనల్ హైవే 161 రహదారిపై ప్రైవేటు వాహనాలు ఆర్టిసి బస్సు ప్రయాణాలు చేసే సమయంలో ఎక్కడైనా సదురా ప్రాంతాలకు వెళ్లి వచ్చే సమయంలో ముఖ్యంగా రాత్రి సమయాలలో అల్లాదుర్గ్ గ్రామం రోడ్డు సమీపంలో ఎన్ హెచ్ హైవే 161 నుండి ఎక్కుటకు దిగుటకు అనేది రోడ్డుకు ఇరువైపులా ఒక డౌన్ పాయింట్ లేకపోవుట వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అల్లాదుర్గ్ మండల కేంద్రం మరియు వివిధ సబ్ డివిజన్ కార్యాలయాలు అనగా ఇంజనీరింగ్ సబ్ డివిజన్ సర్కిల్ పోలీస్ ఐసిడిఎస్ ( స్త్రీ శిశు ) తదితర నాలుగు మండలాలకు కార్యాలయం కేంద్రం కావున అల్లాదుర్గ్ మండల కేంద్రం సమీపంలో అనువైన చోట రోడ్డుకు ఇరువైపులా ఒక డౌన్ పాయింట్ ఏర్పాటు చేయగలరు ప్రస్తుతం మీడియన్ ఓపెనింగ్ అనేది బోడ్మట్ పల్లి,చిల్వర్ మధ్య ఉన్నది తర్వాత 13 కిలోమీటర్ల వరకు అనగా పెద్ద శంకరంపేట్ సమీపం వరకు మధ్యలో ఎక్కడా లేదు ముఖ్యంగా ప్రయాణికులు అయోమయంలో పడటమే కాకుండా ప్రయాణ కాలం వృథా అవుతుంది మా గ్రామ మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వెంటనే అల్లాదుర్గ్ మరియు గాండ్ల బావి తాండ రోడ్డుకు ఇరువైపులా మీడియన్ ఓపెనింగ్ పాయింట్ సదుపాయం కల్పించగలరు మరియు నడిమి తండా ఐబీ చౌరస్తా వద్ద విద్యుద్దీపాల సదుపాయం కల్పించాలని ఎన్ హెచ్ పి డి రెండవసారి ఫిర్యాదు చేసినా అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షుడు కే బ్రహ్మం

# దళితబంధు పథకాననికి ఎంపిక చేయబడిన లబ్దిదారుల వివరాలను ఆన్లైన్ చేయు ప్రక్రియ తక్షణమే పూర్తి చేయాలని

జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు




**భద్రాద్రి కొత్తగూడెం ,మార్చి 21 (అక్షర వెలుగు):** సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో దళితబంధు లబ్దిదారుల వివరాలు ఆన్లైన్ చేయుట, ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణ, పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ఆన్లైన్ ప్రక్రియ, ఆడిట్ పేరాలు పరిష్కారానికి చర్యలు, మన ఊరు, మనబస్తీ – మనబడి, శ్రీరామనవమి తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దళితబందు పథకానికి ఎంపిక చేసిన లబ్దిదారులు ఆన్లైన్ ప్రక్రియ ఇల్లందు, వైరా, కొత్తగూడెం, పినపాక నియోజకవర్గాలలో పూర్తయ్యిందని, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాల ఆన్లైన్ ప్రక్రియ మంగళవారం వరకు పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ నెల 23వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయా మండలాల తహసిల్దారులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి 12 వరకు, మద్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు రెండు షెషన్సులో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సాధారణ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణకు 50, ఓకేషనల్ పరీక్షలు నిర్వహణకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. 32 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోను, 26 రికగ్నైజడ్ జూనియర్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మనవూరు, మనబస్తీ – మనబడి కార్యక్రమంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పన, మరమ్మత్తులు నిర్వహణకు ఏజన్సీలు తయారు చేసిన అంచనా నివేదికలు నియోజకవర్గాల వారిగా ఫోటోలతో సహా అందచేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఈ అంశంపై మంగళవారం తెలి కాన్ఫరెన్సు నిర్వహించనున్నందున నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. శాఖల వారిగా పెండింగ్ ఆడిట్ పేరాలు పరిష్కారం గురించి ప్రస్తావిస్తూ వచ్చే వారం వరకు అన్ని పూర్తి చేసి శాఖల వారిగా నివేదికలు అందచేయాలని చెప్పారు. శ్రీరామనవమి మహోత్సవాలు నిర్వహణకు అధికారులకు కేటాయించిన విధులపై చేపట్టిన చర్యల నివేదికలు అందచేయాలని చెప్పారు. పాల్వంచ మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ బాగా లేదని, యంపిడిఓకు షోకాజ్ జారీ చేయాలని సిఈఓకు సూచించారు. డివైడర్ల మద్యలో మల్టీ పర్పస్ మొక్కలు నాటాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్కు, యంపిడిఓకు సూచించారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని, ఒక్క లైటు వెలగకుండా ఉండటానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, ఉద్యాన అధికారి మరియన్న, డిసిఓ వెంకటేశ్వర్లు, ర.భ. ఈ ఈ భీంమ్లా, పరిశ్రమల శాఖ జియం సీతారాం, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య, సంక్షేమ అధికారి వరలక్ష్మి, డిఆర్డీ అశోకచక్రవర్తి, అన్ని శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య



**మెదక్, అందోల్ మార్చి21 (అక్షర వెలుగు):** నియోజకవర్గం అల్లాదుర్గం మండల ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య మరియు అల్లాదుర్గం అసెంబ్లీ నియోజక వర్గ సాధన కమిటీ అధ్యక్షుడు కే.బ్రహ్మం బాలయ్య మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా కోల్పోయిన ఎంపిడిఓ ఎంఈఓ పిహెచ్సి తదితర భవనాలు 2 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం నూతన పక్క భవనాలు మంజూరీ చేయక పోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధి పై స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గార్కి చిత్త శుద్ధి ఉంటే ప్రత్యేకంగా వెంటనే ప్రభుత్వం నుండి నిధులు మంజూరీ చేయించి పనులు ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బలరాం, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, మార్చి 21 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం మండలం మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2002-2003 సంవత్సర పూర్వ విద్యార్థుల సమ్మేళనం తుర్కయంజాల్ స్వాగత్ కన్వెన్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. నాడు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను శాలువాలతో ఘనంగా విద్యార్థుల సన్మానించి సంతోషపడ్డారు. పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలుసుకుని ఆప్యాయంగా ఒకరినొకరు సహకరించుకుంటూ, సంతోషాలను బాధలను ఒకరితో ఒకరు చెప్పుకుంటూ, ఎవరు ఏ స్థితిలో ఉన్నారు అని తెలుసుకొని, సమస్యలు పరిష్కరించుకుందాం అని మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాపిరెడ్డి, జనార్దన్ రెడ్డి, జంగయ్య, బుచ్చయ్య, అరుణ శ్రీ, శ్రీ రాములు, మోతిలాల్, కిషన్, మమత, ప్రభాకర్, కరుణాకర్ రెడ్డి, సహదేవ, మేడిపల్లి, మల్కీజ్ గూడ, కొత్తపల్లి,తక్కలపల్లి, నానక్ నగర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిటీ పోలీస్ చరిత్రలో సామూహిక ప్రమోషన్-కమ్-పిప్పింగ్ వేడుక



**హైదరాబాద్, మార్చి 21(అక్షర వెలుగు):** హైదరాబాద్ సిటీ పోలీస్ చరిత్రలో మొట్టమొదటిసారిగా, అన్ని ఉత్సాహం మరియు ఆనందాల మధ్య, కొత్తగా పదోన్నతి పొందిన సిబ్బందికి వారి కష్టపడి సంపాదించిన ఎపాలెట్‌లతో అలంకరించడానికి ఈ రోజు నిజాం కళాశాలలో సామూహిక ప్రమోషన్-కమ్-పిప్పింగ్ వేడుక జరిగింది. కానిస్టేబుల్ హోదాలో పనిచేస్తున్న మొత్తం 382 మంది సిబ్బందికి హెడ్ కానిస్టేబుల్ స్థాయికి పదోన్నతి లభించింది. హెడ్ ??కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన 382 మందిలో 42 మంది మహిళలు ఉన్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ అధ్యక్షత వహించి, ప్రమోట్ చేసిన అధికారులు మరియు వారి కుటుంబాలను ప్రస్తుత స్థాయికి ఎదిగినందుకు అభినందించారు, అంతేకాకుండా వారి విధులలో అంకితభావం మరియు అంకితభావంతో పని చేసేలా ప్రోత్సహించారు. త్వరితగతిన గుర్తించడానికి ప్రమోట్లు చేస్తున్న కృషిని ఆయన అభినందించారుమరియు నేరస్థులను పట్టుకోవడం మరియు డయల్ 100 కాల్‌లకు సకాలంలో ప్రతిస్పందన.సీనియర్ అధికారులతో పాటు, పదోన్నతి పొందిన అధికారులను పోలీసు కమిషనర్ చిహ్నాలతో అలంకరించారు. "ప్రమోషన్‌లు మొత్తం ఉద్యోగి నైతికతను, ఉద్యోగ సంతృప్తిని మెరుగుపరుస్తాయి. మీరందరూ సోపానక్రమం యొక్క నిచ్చెనలో తదుపరి దశకు చేరుకున్నప్పుడు, ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరచడం మరియు మెరుగుపరచడం అత్యవసరం. అని సీపీ ఆనంద్ అన్నారు ఎచ్‌సిపి చీఫ్ ఆనంద్ హెల్పింగ్ హ్యాండ్ ఎన్‌జిఓ ఫౌండేషన్‌తో ఎమ్‌ఓయు ను మార్చుకున్నారు, పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి మరియు అనుకూలీకరించిన ఆహారం, వ్యాయామ ప్రణాళికను ప్రతిపాదించడానికి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ పని చేస్తుంది. ఈ వేడుక పదోన్నతి పొందిన సిబ్బందిలో అపారమైన గర్వం మరియు ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఎచ్‌సిపి యొక్క అధికారులు మరియు సిబ్బంది సిబ్బందిని ప్రోత్సహించడం కోసం చీఫ్ ఆఫీస్‌తో చాలా కష్టపడి మరియు అనుసంధానాన్ని కొనసాగించారు. ప్రమోట్ అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులు పోలీస్ డిపార్ట్‌మెంట్ పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేసారు మరియు ఉత్సాహంతో సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. డి.ఎస్ చౌహాన్, ఐపిఎస్ ఎడిడిఎల్.ఎఆర్ శ్రీనివాస్ ఐపిఎస్ జేటి.సిపి క్రైమ్ ఎస్ఐటి శ్రీ.ఎం.రమేష్ ఐపిఎస్ జేటి.సిపి అడ్మిన్ పి. విశ్వ ప్రసాద్ ఐపిఎస్ జేటి.సిపి స్పెషల్ బ్రాంచ్, శ్రీ కార్తికేయ ఐపిఎస్ జేటి.సిపి. ఈ కార్యక్రమంలో సిఎఆర్ హెచ్‌సిలు, హైదరాబాద్ సిటీ పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# యాదాద్రీశుడికి కాళేశ్వరం గోదావరిజలాలతో అభిషేకం

- మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా మొదలైన క్రతువు
- 28వరకు బాలాలయంలో ప్రత్యేక హోమాలు



**యాదాద్రి, మార్చి 21 (అక్షర వెలుగు):** యాదాద్రి దివ్యక్షేత్రంలో స్వాతినక్షత్రం పురస్కరించుకుని స్వామివారికి 108 కలశాలతో అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. లక్ష్మీ నరసింహస్వామి బాలాలయంలో మహాపంచకుండాత్మక యాగం ప్రారంభమైంది. సోమవారం నుంచి ఏడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. తర్వాత భక్తులకు గర్భగుడిలో స్వామివారిని దర్శించుకునే భాగ్యం లభించనుంది. అనంతరం స్వామి వారి నిత్య పూజా కైంకర్యాలు చేపట్టి, బాలాలయ ముఖ మండపంలో తూర్పు అభిముఖంగా సువర్ణ మూర్తులను అధిష్టింప జేశారు. మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా స్వయంభువుల అనుమతి నిమిత్తం ఉదయం 9.35 గంటలకు ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి, ఆలయ ఈవో గీత.. ప్రధానాలయంలోకి వెళ్లారు. హాకుంభ సంప్రోక్షణలో భాగంగా స్వామి వారికి అభిషేకానికి కాళేశ్వరం గోదావరి జలాలను వినియోగించారు. కాళేశ్వరం 15వ ప్యాకేజీలో నిర్మించిన ఆఫ్టేక్ 2 నుంచి గోదావరి జలాలు యాదగిరిగుట్ట మండలంలోని జంగంపల్లికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి స్వాగతం పలికారు. గోదావరి శుద్ధ జలాలను రాగి చెంబుతో తీసుకువచ్చి బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 పారాయణ దారులు, ఆలయ అర్చక బృందంతో ఈ క్రతువు జరుగుతోంది. ఆలయ గోపురాల కలశాలన్నింటికీ సంప్రోక్షణ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం నుంచి 28వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో బాలాలయంలో పూజా కార్యక్రమాలు జరుగుతాయి. 28న సంప్రోక్షణ అనంతరం బాలాలయంలోని స్వామివారి ఉత్సవమూర్తులను శోభాయాత్రగా ప్రదానాలయంలోకి తరలిస్తారు. అన్ని పూజలు పూర్తయిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించనున్నారు. యాదాద్రిలో స్వామివారి దర్శనం ఒకెత్తయితే అక్కడ కాలు పెట్టింది మొదలు, ఇంటికి తిరుగు పయనమయ్యేదాకా అడుగడుగునా పునర్నిర్మాణ. ఆలయ విస్తరణ పనుల శోభతో యాదాద్రి వైభవం మనసును కట్టిపడేసే తీరు మరో ఎత్తు. అబ్బురపరిచే కృష్ణరాతి శిల్పాలు.. ఆకట్టుకునే సప్తరాజగోపురాలు.. సింహరూప యాలీ పిల్లర్లు, 12 మంది ఆళ్వారుల విగ్రహాలు, రాత్రివేళ ఆలయాన్ని బంగారు రంగులో మెరిపించే విద్యుత్తు ధగధగలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఓ ఆధ్యాత్మిక క్షేత్రం ఇలా సిద్ధమైందంటే దాని వెనుక వేలమంది శిల్పులు, కార్మికుల ఏళ్ల శ్రమ.. కోట్ల సంపద ఉన్నాయి. వీటన్నింటికి మించి సీఎం కేసీఆర్ గొప్ప సంకల్పం.. స్వీయ పర్యవేక్షణ దాగుంది. ప్రపంచమే అబ్బురపడేలా యాదాద్రి క్షేత్రాన్ని తీర్చిదిద్దే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం భుజానేసుకోవడమే అద్భుతం. మొత్తానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారి ఆలయం భక్తులకు దర్శనమిచ్చేందుకు ముస్తాబవుతోంది. ఈ నేపథ్యంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాకుంభ సంప్రోక్షణ మహాక్రతువు ప్రారంభమైంది. విశ్వక్సేనుడి తొలిపూజ స్వస్తి పుణ్యాహ వాచన మంత్రాలతో స్వామి వారి ప్రధానాలయ ఉద్ఘాటన మహాకుంభ సంప్రోక్షణకు అంకురార్పణ చేశారు. బాలాలయంలో పంచకుండాత్మక యాగం కోసం యాగశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా వెదురు కర్రలతో యాగశాలను నిర్మించారు. మహాకుంభ సంప్రోక్షణలో భాగంగా స్వామి వారికి అభిషేకానికి కాళేశ్వరం గోదావరి జలాలను వినియోగించారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com